క్లుప్తంగా

విద్యార్థికి నగదు ప్రోత్సాహకం

నాగారం : డి.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యానభ్యసించిన లింగారెడ్డితండాకు చెందిన విద్యార్థి జాటోతు ప్రశాంత్ 5వ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఎక్కువ మార్కులు సాధించినందుకు గాను మంగళవారం కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రూ.2500 నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ అనంతగుప్తా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు కెనరా బ్యాంక్ సౌజన్యంతో ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పల్లెర్ల మల్లేష్, హెచ్ఎం జి.లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ చికిత్స

అర్వపల్లి : పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స కోసం గోపాలమిత్రల ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్ కోరారు. మండల పరిధిలోని వేల్పుచెర్ల గ్రామంలో మంగళవారం పశువులకు గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. 61 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఖమ్మంపాటి కరుణాకర్, గోపాలమిత్రల సూపర్‌వైజర్ ఎల్. శ్రీనివాస్, గోపాలమిత్రలు కుంభం సురేందర్, ఆల్దాస్ లింగయ్య, భవిత్, రైతులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



చెక్కు పంపిణీ చేస్తున్న ఉపేందర్

అర్వపల్లి : సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. గ్రామానికి చెందిన నిమ్మల సౌక్కమ్మ ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 48 వేల చెక్కును మంగళవారం ఆమె కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల సోమిరెడ్డి, పున్న హరిప్రసాద్, కొటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, నిమ్మల యాదయ్య, నర్సింగ వెంకన్న, లొడంగి నాగరాజు, బొమ్మెరబోయిన వెంకన్న, కుంభం నాగరాజు, యాగానందం, చింతల సురేష్, రామ్మూర్తి, సోమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు అందించాలి

అర్వపల్లి : అర్వపల్లిలోని పశువైద్యశాలలో నీటి వసతి కరువైంది. ఇంతకాలం పనిచేసిన చేతిపంపు కొన్ని నెలలుగా నీళ్లు అందక నిరుపయోగంగా మారింది. ఈ ఆస్పత్రికి చుట్టుపక్కల మండలాల నుంచి కూడా రైతులు తమ పశువులను, జీవాలను వైద్యం కోసం తోలుకొస్తారు. కానీ ఆస్పత్రిలో తాగు నీరు లేక పోవడంతో వారికి ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పశువైద్యశాలలో నీటి వసతి కల్పించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం



దురాజ్‌పల్లి : బీసీ బంధు చెక్కులు అందిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట : లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి



పెన్‌పహాడ్ : విక్రమ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

దురాజ్‌పల్లి : అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బీసీ బంధు పథకంలో భాగంగా మొదటి విడతలో ఎంపికైన 300 మంది వెనుకబడిన తరగతుల చేతి వృత్తి, కులవృత్తుదారులకు ఒక్కొక్కరికి రూ. లక్ష ఆర్థికసాయాన్ని కలెక్టర్ ఎస్.వెంకట్రావుతో కలిసి అందజేసి మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 60 ఏళ్లలో జరగని అభివృద్ధి రాష్ట్ర ఏర్పాటు తరువాత 10 ఏళ్లలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ సీఈఓ సురేష్ కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్టా కిషోర్, జెడ్పీటీసీ మామిడి అనిత పాల్గొన్నారు.

పేదలకు వరం జీఓ 58

సూర్యాపేట : నిరుపేదలకు వరం జీఓ 58 అని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కేంద్రంలోని 18వ వార్డు సుందరయ్య నగర్‌లో ఏళ్ల క్రితం ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు వేసుకున్న 95మంది పేదలకు శాశ్వత ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, కలెక్టర్ వెంకట్రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్ మాలోతు కమలచంద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సపవత్ తండాకు చెందిన పలువురు గిరిజనులు మంగళవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్‌రెడ్డి, లాలునాయక్, సురేందర్, ఎంపీటీసీ లక్ష్మిసైదులు, మాజీ సర్పంచ్ వాసుదేవరెడ్డి, మధుర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడికి మంత్రి నివాళి

పెన్‌పహాడ్: మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు మేకపోతుల సైదమ్మ-సీతారాముల పెద్ద కుమారుడు మేకపోతుల విక్రమ్ మృతదేహాన్ని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మంగళవారం సందర్శించారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, సర్పంచ్ రామినేని పుష్పావతి, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిట్టు నాగేశ్వర్ రావు, ఎంపీటీసీ మామిడి రేవతిపరందాములు, జూలకంటి వెంకట్‌రెడ్డి, కొండా జానకిరాములు, మామిడి శోభన్, శ్రవణ్ పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల పరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి కుశలయ్య తెలిపారు. రూ.కోటి 50 లక్షలు, దాతల సహకారంతో దండు మైసమ్మ నూతన ఆలయాన్ని నిర్మించగా ఈ ఆలయంలో విగ్రహాలను ప్రతిష్ఠించనున్నట్లు తెలిపారు. మొదటిరోజు బుధవారం గోపూజ, వేద పఠనం, గ్రామ ప్రదక్షిణ, గణపతి పూజ, రెండవ రోజు గురువారం వాస్తు పూజ, వాస్తు హోమం, వాస్తు బలి, మూడవరోజు శుక్రవారం గవ్యాంత పూజలు, పీఠ పూజ అనంతరం యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన జరగనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఆశా వర్కర్లకు రూ.18వేల వేతనం చెల్లించాలి



వైద్యాధికారికి వినతిపత్రం ఇస్తున్న ఆశా వర్కర్లు

పెన్‌పహాడ్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 18వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక వైద్యాధికారి స్రవంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశాలకు హెల్త్‌కార్డులు, ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, గోవర్ధన, నాగలక్ష్మి, కనకమ్మ, నీల, సుజాత, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ్ నియామకంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



సూర్యాపేటలో బాణసంచా కాలుస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

భానుపురి : ఏఐసీసీ కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యులుగా నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులైన సందర్భంగా పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఆ పార్టీ శ్రేణులు మంగళవారం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ. అంజద్ అలి మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో ఉత్తమ్‌కుమార్ రెడ్డి, దామోదర్ రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధరల నియంత్రణలో ప్రభుత్వాలు విఫలం



వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

పెన్‌పహాడ్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో విఫలం చెందాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ఐ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపురం – పస్తాల రోడ్డు పనులు చేపట్టాలి



మాట్లాడుతున్న కడియం కుమార్

నాగారం: మండలంలోని లక్ష్మాపురం నుంచి పస్తాల మీదుగా వెలిశాలకు వెళ్లే అర్అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. లక్ష్మాపురం నుంచి పస్తాల మీదుగా వెలిశాలకు వెళ్లే రోడ్డు పూర్తిగా కంకరతేలి గుంతలమయంగా మారిందన్నారు. నూతన రోడ్డు మంజూరైందని అధికారులు చెబుతున్నా నేటికీ పనులు చేపట్టడం లేదన్నారు. పస్తాలరోడ్డు కల్వర్టు వద్ద బిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు కండెం భిక్షం, పద్మ, గుడిపూడి వెంకటేశ్వర్లు, అంజయ్య, శ్రీను, నర్సయ్య, మల్లమ్మ, నాగయ్య, అవిలయ్య, లింగయ్య ఉన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ముందంజ



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిషోర్, అదనపు కలెక్టర్ ప్రియాంక



తిరుమలగిరిలో మైనార్టీ బంధు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



అర్వపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్



తిరుమలగిరిలో పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్



నాగారంబంగ్లాలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

తిరుమలగిరి : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో రూ.7.85 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తిరుమలగిరి పట్టణంలోని 7వ వార్డులో రూ.1 కోటితో డ్రెయినేజీ నిర్మాణం, వ్యవసాయ మార్కెట్ యార్డులో రూ.2 కోట్లతో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణం, రూ.3 కోట్లతో ఆడిటోరియం భవన నిర్మాణం, 9వ వార్డులో రూ.1 కోటితో కల్వర్టు నిర్మాణం, 10వ వార్డులో రూ.15 లక్షలతో ముదిరాజ్ సంఘ భవనం నిర్మాణం, 1వ వార్డులో రూ.25 లక్షలతో మున్సిపాలిటీ స్వాగత ద్వారం, 2వ వార్డులో బీసీ హాస్టల్ ప్రహరీ నిర్మాణం, రూ.12 లక్షలతో శాలివాహన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం, 5వ వార్డులో రూ.15 లక్షలతో పద్మశాలీ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం, 8 వార్డులో రూ.15 లక్షలతో బుడిగ జంగాల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో 45 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసం వద్ద 22 మందికి మైనార్టీ బంధు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక, మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజనిరాజశేఖర్, వైస్ చైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి, రైతు బంధు జిల్లా కోఆర్డినేటర్ రజాక్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, డీఈఈ రమాదేవి, ఈఈ జి.సత్యనారాయణ, ఏఈ సురేష్‌కుమార్, మేనేజర్ బుచ్చిబాబు, సిబ్బంది ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా పనులు పూర్తి చేయాలి

తుంగతుర్తి నియోజకవర్గంలో మంజూరైన నూతన పంచాయతీ భవనాలు, హెల్త్ సబ్ సెంటర్లు, కమ్యూనిటీ హాల్ భవనాలు, సీసీ, బీటీ రోడ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తిరుమలగిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఈఈ బి.ప్రభాకర్, హేమంత్‌కుమార్, కొండయ్య, విష్ణువర్ధన్‌రావు, ఏఈలు శ్రీనివాస్, రవికుమార్, లావణ్య, శ్రీనివాస్, రాంబాబు, ప్రభు కిరణ్, అశోక్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

అర్వపల్లి : ఆడపిల్లలు ఇంటికి భారం కాకుండా ఉండడానికే సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం 44 మంది మహిళలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, నాయబ్ తహసీల్దార్ కంట్లమయ్య, ఆర్ఐ కరుణాకర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు జలంధర్‌రావు, పాష, సర్పంచ్ బి.సునీతారామలింగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు అండగా కల్యాణలక్ష్మి పథకం

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం ఆడపిల్లలకు వరంలాంటిదని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రహదారిబంగ్లాలో మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, ఆర్ఐ లక్ష్మీనర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ ఉప్పలయ్య, మహేశ్వరి, సర్పంచ్‌లు యారాల నర్సింహారెడ్డి, ఎస్‌కె.నాగుల్‌మీరా, బీఆర్ఎస్ నాయకులు దోమల బాలమల్లు, కూరం వెంకన్న, తరాల ఆంజనేయులు, మల్యాల అశోక్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం



నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు



తుంగతుర్తిలో రిటైర్డు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గాంధీనగర్ పరిధిలోని లయోల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లూయిదాస్, సునీల్, కృపారావు, అమల్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్‌స్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి సర్వేపల్లి రాధాకృష్ణన్ వేశధారణను ప్రదర్శించారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ వేణుగోపాలరావు, హెచ్ఎం. వీరాచారి, ఉపాధ్యాయ బృందం కార్యదర్శి మహేష్‌గౌడ్, రమేష్, అర్జున్, చంద్రమౌళి, తదతరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరి పాఠశాలలో..

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల వేషధారణలో విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బిపిన్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం..

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని తొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కసిరెడ్డి అశోక్‌రెడ్డి, మల్లిఖార్జున్ గౌడ్, మురళి, అనితాకుమారి, సంధ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మండడి పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

నాగారం : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పసునూర్ మోడల్‌స్కూల్‌లో, నాగారం ప్రాథమిక, జెడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపల్ కుంట రమేష్, హెచ్ఎంలు పల్స వెంకన్న, వర్దెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

రిటైర్డు ఉపాధ్యాయులకు సన్మానం

తుంగతుర్తి : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రిటైర్డు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు లక్ష్మారెడ్డి, జాన్, సంతోష్, పుల్లయ్య, లింగయ్య, అంతయ్య, కృష్ణారెడ్డి, మాధవరావు, మల్లారెడ్డి, రామచంద్రయ్య, వాసవీక్లబ్ సభ్యులు బండారు వీనా, వినయ్, దయాకర్, శ్రీనివాస్, సూర్యకళ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాత పాల్వాయి వెంకన్న సహకారంతో బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో యర్ర హరికిషన్, గురువయ్య, ప్రశాంత్, లక్ష్మణ్, పవన్‌కళ్యాణ్, మధు, మనోజ్, భానుప్రకాష్, రాంబాబు, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.



సూర్యాపేట రూరల్ : లయోల పాఠశాలలో..



తిరుమలగిరిలో..



నాగారం ప్రాథమిక పాఠశాలలో..



తిరుమలగిరి : తొండ గ్రామంలో..



అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో..



తుంగతుర్తి : బహుమతులు అందజేస్తున్న దాత

పూర్వ విద్యార్థుల దాతృత్వం

మునగాల : బరాఖత్‌గూడేనికి చెందిన మొలుగూరి వెంకటేశ్వర్లు రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమై చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నాడు. దీంతో 2001లో స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో తనతో పాటు పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు మంగళవారం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు షేక్ జానీబాబా, సిరికొండ నాగేశ్వరరావు, చిర్ర నాగరాజు, అనంతుల శ్రీను, వల్లోజు ఉపేందర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

మునగాల: హెచ్ఐవీ వ్యాధి పట్ల వైద్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ వలిగొండ ఆంజనేయులు సూచించారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ ప్రారంభించి అనంతరం హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా సూపర్‌వైజర్ సుజాత, నాగలక్ష్మి, సుజాత, కవిత, హెల్త్ అసిస్టెంట్ సురేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వాలని వినతి

నడిగూడెం : రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం నడిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం తహసీల్దార్ టి.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

అర్హులైన రైతులకు పాస్‌పుస్తకాలు అందించాలి



నూతనకల్ : రాస్తారోకో చేస్తున్న నాయకులు



మద్దిరాలలో ధర్నా చేస్తున్న నాయకులు

నూతనకల్ : జెన్నారెడ్డి భూస్వాముల దగ్గర భూములు కొనుగోలు చేసిన అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని కోరుతూ సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సూర్యాపేట-దంతాలపల్లి ప్రధాన రహదారిపై మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. జెన్నారెడ్డి భూస్వాముల దగ్గర 60 ఏళ్ల క్రితం భూములు కొనుగోలు చేసి సాగు చేస్తున్న రైతులకు నేటి వరకు పట్టాలు అందించకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రేణుక, ఎర్ర అఖిల్‌కుమార్, నాగయ్య, సంతోషి, యాకూబ్, పరశురాం పాల్గొన్నారు.

పేదల భూ సమస్య పరిష్కరించాలి

మద్దిరాల : మద్దిరాలలో జన్నారెడ్డి శ్యామ్‌సుందర్ రెడ్డి వద్ద కొనుగోలు చేసిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు అందజేసి పేదల భూముల సమస్య పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు మాట్లాడారు. తాత, ముత్తాతల కాలంలో భూములు కొనుగోలు చేసి నేటి వరకు సేద్యం చేసుకుంటున్నా ఇప్పటివరకు ఆ భూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇవ్వలేదన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందాల శంకర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తొట్ల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కల్లేపల్లి భాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు అభినందన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సాటిక సుధాకర్, ఉపాధ్యాయుడు చొల్లేటి వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందడంతో వారిని మంగళవారం పాఠశాలలో ఉపాధ్యాయులు అభినందించారు. అభినందించిన వారిలో ఉపాధ్యాయులు యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, ఆర్.సుగుణ, జి. ఇందిర, జి.మంజుల, వై.మధుసూదన్‌రావు ఉన్నారు.